# రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు

**సిరిసిల్ల జూన్ 25 నవభూమి బ్యూరో** ఎరువుల సరఫరా పై కంపెనీ డీలర్లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎరువుల సరఫరా పై కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర స్టోరేజి అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేర ఎరువులను స్టోర్ చేయాలని అన్నారు. ప్రైవేట్ డీలర్లకు ఖరీఫ్ సీజన్ లో ఎంత ఎరువుల అలాట్మెంట్ ఉంది, రైతులకు ఏ మేర విక్రయం చేశారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉంది వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ప్రతి డీలర్ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.బల్క్ స్టాక్ పెట్టుకొని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల షాపులకు ఎంత స్టాక్ ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు, ప్రతి షాప్ వద్ద ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది వివరాలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, వివిధ ఎరువుల కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్

### ఐసిడిఎస్ పిఓ రేఖల మమతకు యూనియన్ సమ్మె నోటీసు



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 26:–** దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు తమ డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్ల రద్దు కోరుతూ ఈ నెల జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటున్నదని సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, స్వరాజ్యం జిల్లా కమిటీ సభ్యురాలు రషిద, గాయం ప్రమీల, ఇంద్రపల్లి సైదమ్మ, డివిజన్ కార్యదర్శి తుడి అరుణ, ప్రమీల, రాధాబాయి, లక్ష్మిలు బుధవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతకు సమ్మె నోటీసు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని, టీచర్లు, హెల్పర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం టీచర్లకు రూ.32,000, హెల్పర్లకు రూ.26,000లు ఇవ్వాలని, 45, 46వ ఐఎల్సి ప్రకారం ఇఎస్ఐ, ఇపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఐసిడిఎస్ ను రద్దు చేసే ఆలోచన రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని, ఐసిడిఎస్ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను కొనసాగించాలని సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అన్ని వెంటనే ఇవ్వాలి

### ఎంఈఓ బాలుకు వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్వి నేత షోయబ్





**మిర్యాలగూడ నవభూమి జూన్ 26:–**ప్రభుత్వ పాఠశాలలు జూన్ 12న తరగతులు ప్రారంభమైన ఇంత వరకు పాఠ్య పుస్తకాలు ఇవ్వడంలో జాప్యం వహించడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనమనీ టీ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ ఆరోపించారు. బుధవారం స్థానిక ఎంఈఓ ఎల్. బాలునాయక్ కు వినతి పత్రం సమర్పించి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన విషయంలో శుభ్రత పాటించక పోవడం ప్రభుత్వ బడుల్లో టాయిలెట్స్ లేకపోవడం శోచనీయమన్నారు. విద్య సంస్థలలో ఎప్పటికి విద్యార్థులకి తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష వైఖరికి నిదర్శనమన్నారు. సరైన అట స్థలం విశాలమైన తరగతి గదులు ఉండవలసిన అవసరం ఉన్న 70 శాతం పాఠశాలలో అట స్థలాలు లేకపోవడం దారుణమన్నారు.రాష్ట్రంలో ప్రవేట్ విద్యాసంస్థల ముసుగులో పెద్ద మాఫియా నడుస్తుందని పేద, మధ్య తరగతి విద్యార్థులే లక్ష్యంగా అధిక పీజులు వసూల్ చేస్తూ ఆర్థిక లూటీ చేస్తున్నారనీ బుక్స్, యూనిఫామ్ కచ్చితంగా తమ దగ్గరే తీసుకోవాలని ఒత్తిడి తెచ్చి పీజులకి సంబంధం లేకుండా 15000నుండి 20000వేల వరకు అధిక భారం మోపుతున్నారన్నారు. ఎలాంటి అర్హత లేని వాళ్ళతో బోధిస్తూ ,ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన ఎమర్జెన్సీ: మాజీ ఎంపీ బూర

**సిరిసిల్ల జూన్ 25 నవభూమి బ్యూరో** అధికారం కోసం రాజ్యాంగాన్ని హత్య చేసి, ప్రజాస్వామ్యాన్ని కలరాస్తూ దేశంలో నాటు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు గడిచిందని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన మౌన ప్రదర్శన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ...అధికారం కోసం మానవ హక్కులను కాలరాస్తూ ఇందిరా గాంధీ రాజ్యాంగాన్ని హత్య చేసి దేశంలో ఎమర్జెన్సీ విధించిందని మండిపడ్డారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో మీడియా గొంతు నొక్కుతూ ప్రతిపక్ష నేతలు పాత్రికేయులను నిర్దాక్షిణ్యంగా జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మార్చి సోషలిస్టు సెక్యులరిస్టు అనే పదాలను పెట్టారని దేశంలో 99 రోజులు రాష్ట్రపతి పాలన పెట్టినరోజు అన్నారు. ఆనాడు రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడిన వ్యక్తులను కాల్చి చంపిన పట్టించుకునే దిక్కు లేదని న్యాయమూర్తులకు సైతం సంకెళ్లు వేశారన్నారు. భారత రాజ్యాంగం దేశానికి త్రిశూలం లాంటిదని ప్రజాస్వామ్య విభాగాలను అణిచివేస్తూ అధికారాలను కాలరాస్తూ కేవలం అధికారం కోసం రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారన్నారు. ఇందిరాగాంధీ గరీబి హటావో అంటూ రాజ్యాంగాన్ని ఆపహాస్యం చేస్తూ రాహుల్ గాంధీ రాజ్యాంగం గురించి మాట్లాడటం హత్య చేసి సంతాపం తెలిపినట్లు ఉందన్నారు. అసువులు బాసిన అందరికీ జోహార్లు తెలిపారు. అనంతరం ఎమర్జెన్సీ సమయంలో పోరాటం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రాజిరెడ్డి, ప్రభాకర్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్ బిజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.




# మత్తుతో యువత బంగారు భవిష్యత్తుకు ముప్పు






**మహబూబాబాద్ టౌన్ జూన్ 25, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, మహబూబాబాద్ లో డ్రగ్స్ నియంత్రణ వారోత్సవాల సందర్భంగా షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని షీ టీం ఎస్సై సునంద నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారుతోందని, చదువులపై దృష్టి సరిగా లేక పోవడం, మానసికంగా కుంగిపోవడం, అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమవడం వంటి దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. ఒకసారి మత్తుకు అలవాటుపడిన తర్వాత తిరిగి సాధారణ జీవితానికి రావడం చాలా కష్టమని, అప్పుడు విద్యార్థులు చదువును వదిలి నేరాలదిశగా వెళ్లే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించి చదువుపై శ్రద్ధ పెంచుకోవాలని సూచించారు.మాదకద్రవ్యాల ప్రమాదాలపై చైతన్యం కలిగించే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో పెయింటింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తాము మత్తుపదార్థాలపై ఉన్న అవగాహనను చిత్రరూపంలో ప్రదర్శిస్తూ ఆసక్తికరంగా పాల్గొన్నారు. పోలీసులు ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు కాల్ చేసి పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, వినియోగం, ఇతరులను ప్రేరేపించే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని వివరించారు. ఇటువంటి కేసుల్లో నిందితులకు 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.ఇలాంటి దుష్ప్రవర్తనల వల్ల యువత చదువులను వదిలిపెట్టి తమ జీవితాలను మానసికంగా, ఆర్థికంగా నాశనం చేసుకుంటున్నారని, ఒకసారి మత్తుకు బానిసలైన విద్యార్థులు ఈ పదార్థాలను కొనుగోలు చేసేందుకు ఎలాంటి అకృత్యానికైనా వెనకాడరని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, ఉత్పత్తి, ఇతరులను ప్రేరేపించడం వంటి కార్యకలాపాలు ఎవరి పరిసరాల్లోనైనా కనిపించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దీనికోసం తెలంగాణ మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1-844-289-0899 ద్వారా సమాచారం ఇవ్వవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నివారణకు తమ వంతు బాధ్యతగా సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాయక్, అధ్యాపక బృందం, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మహబూబాబాద్ ఉమెన్ సెల్ ఎస్సై ఆనందం, షీ టీం సభ్యులు రమేష్, పార్వతి, సౌభాగ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

### పాలిస్టర్ వస్త్రానికి పవర్లూమ్ కార్మికులకు,ఆసాములకు

# ఒప్పందం ప్రకారం కూలీ ఇవ్వాలి



**సిరిసిల్ల జూన్ 25 నవభూమి బ్యూరో** సిఐటియు ఆధ్వర్యంలో పాలిస్టర్ అసోసియేషన్ ఆఫీస్ ముందు ధర్నా సంఘం , అధ్యక్ష కార్యదర్శులకు వినతిపత్రం అందజేత రెండు రోజుల్లోపు సమావేశం ఏర్పాటు చేసి కూలీ పెంచి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం యజమానుల సంఘం అధ్యక్ష , కార్యదర్శుల హామీ పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , ఆసాములకు కూలీ తగ్గించి ఇస్తున్న యజమానుల వైఖరికి నిరసనగా వెంటనే కూలీ పెంచి ఇవ్వాలనే డిమాండ్ తో ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘ భవనం ముందు ధర్నా చేపట్టి సంఘం అధ్యక్ష , కార్యదర్శులు ఆడెపు భాస్కర్ , అంకారపు రవి గార్లకు లెటర్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు కార్మిక సంఘ నాయకులు మూషం రమేష్ , కోడం రమణ మరియు కార్మికులతో చర్చలు జరిపి రెండు రోజుల వరకు యజమానులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి కూలీ పెంచి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా %జ×ఖ% – పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణ గార్లు మాట్లాడుతూ పాలిస్టర్ వస్త్రానికి పవర్లూమ్ కార్మికులకు , ఆసాములకు గత సంవత్సర కాలంగా ఒప్పందం ప్రకారం కూలి చెల్లించకుండా కార్మికులకు నష్టం చేసే విధంగా యజమానులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా యజమానులు వెంటనే ఒప్పందం ప్రకారం కూలి చెల్లించాలని లేకుంటే కూలి తగ్గించి ఇస్తున్న యజమానులపై లేబర్ ఆఫీసులో కేసులు నమోదు చేయిస్తామని అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అన్నల్దాస్ గణేష్ , నక్క దేవదాస్ , భాస శ్రీధర్ , స్వర్గం శేఖర్ , కందుకూరి రమేష్ , ఎనగంటి సత్యం , ఎలగొండ దాసు , బింగి ప్రభాకర్ , చిప్ప శంకర్ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్పిసి 2025 పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

◆ జూలై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకినమోదు ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి జూన్(25)** విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు జీవన శైలినిపెంపొందించాలని,మొక్కలు నాటటం నీటి సంరక్షణ వ్యర్థాలను వేరుచేసేఅలవాట్లనువిద్యార్థులకు అలవరచాల్సినఅవసర%శీ%ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.నేషనల్ గ్రీన్ కోర్ తయారు చేసిన నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్ ఎస్పిసి) 2025 పోస్టర్‌ను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని విద్యా సంస్థల విద్యార్థులు ఈపోటీలో పాల్గొనాలన్నారు.హార్ట్ ద వే ఆఫ్ లైఫ్ అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్ఎస్పిసి పోటీని పర్యావరణ సంరక్షణ(పీఎస్జి) నిర్వహిస్తోందని.ఈపోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందన్నారు.ఈపోటీలు కేంద్ర విద్యా పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో నిర్వహిస్తున్నారని,ఫలితాలు ఆగస్టు 30నప్రకటిస్తారన్నారు.1వతరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహిస్తారని ఈకోమిత్రం ఆప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని. హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ ఉంటుందని..రిజిస్ట్రేషన్ ఫీజులేదన్నారుమొక్కనాటుతున్ననీరు సేవ్ చేస్తున్న వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు పోటీ ఐదు విభాగాల్లో నిర్వహిస్తారని.1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి 9వ తరగతి నుండి 12వ తరగతి డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు సామాన్య పౌరులు కూడా పాల్గొన వచ్చన్నారు.పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి వెంటనే ఈ-సర్టిఫికెట్ లభిస్తుందని..విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇస్తారన్నారు.ఈపోస్టర్ విడుదలలో ఎన్జిసి కో ఆర్డినేటర్,జిసీడివో గౌసియాబేగం ఏఎంఓ శ్రీనివాస్లు పాల్గొన్నారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో వరంగల్ సీపీ ప్రత్యేక పూజలు

**పాలకుర్తి నవభూమి జూన్ 25** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



### వరంగల్ సీపి సన్ ప్రీత్ సింగ్

నిర్వహించారు.సీపీ సన్ ప్రీత్ సింగ్ ను ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ దూలం పవన్ కుమార్, ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామిణ్ 2025లో జిల్లా ముందంజలో ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 25** స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025లో జిల్లాను దేశంలోనే అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్‌హాల్లో అన్నిమండలాలఎంపిడిఓ,ఎంపీఓఏపిఎంఎస్,ఏపివో,గ్రామ పంచాయితీ కార్యదర్శులకు ఎస్.ఎస్.జి-2025 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని మాట్లాడారు.జిల్లాలోని ప్రతీ గ్రామంలో చెత్తసేకరణ, వ్యర్థాల నిర్వహణ పారిశుధ్యకార్మికులపని తీరు బాగుండాలన్నారు. ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండాసరైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతీగ్రామానికి20చొప్పునఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు ఎస్ఎస్జి(జి) పారామీటర్స్ అన్నీ సరిగా ఉండేలని ప్రతి పౌరుని ద్వారాఎస్బిఎం(జి)ఎస్ఎస్జి2025 మొబైల్ ఏపిపి ద్వారా సిటిజన్ ఫేస్బుక్ ఇచ్చేలా కృషి చేసి జిల్లా ప్రతిష్టను నిలపాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్కు సంబంధించినపోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు ఈసమా వేశంలో జిల్లా పంచాయితీ అధికారిణి స్వరూప, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి,ఎస్బిఎం డిసి కర్ణాకర్ తదితరులు పాల్గోన్నారు.

## ఎఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా నాగునాయక్






**మిర్యాలగూడ నవభూమి జూన్ 25:–** ఎఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ సపావత్ రాములునాయక్ జిల్లా అధ్యక్షులు ఆంగోత్ ప్రవీణ్ నాయక్ లు మిర్యాలగూడ నియోజక వర్గ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం (ఎఐబిఎస్ఎస్) అధ్యక్షులుగా కొర్ర నాగు నాయక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని హైద్రాబాద్ లోనీ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## పౌష్టికాహారం అందిస్తూ.. పాఠాలు బోధించాలి


### కలెక్టర్ సందీప్ కుమార్

### అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఆకస్మిక తనిఖీ



**సిరిసిల్ల జూన్ 25 నవభూమి బ్యూరో** అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు.అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తరగతులను పరిశీలించారు. స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో పరిశీలించి, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.

## మెదక్ ఎంపీగా ఎం రఘునందన్ రావు బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి



**చేగుంట జూన్ 25 నవభూమి** మెదక్ ఎంపీగా బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలో సుమారు రూ.600 కోట్లకు పైగా కేంద్ర నిధులతో మెదక్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది..!!సంగారెడ్డి జిల్లా కి జవహర్ నవోదయ పాఠశాల, మియాపూర్ టు సంగారెడ్డి జాతీయ రహదారి ( 6 %ఖుఅవ%) మంజూరు, %ఎష్ట్రవశ్రీ% చౌరస్తా బ్రిడ్జి, చిరకాల స్వప్నం చేగుంట రైల్వే బ్రిడ్జి, ఈదులనాగులపల్లి %=ాదీ, ా==% టు మెదక్ 765%ణ% మెయింటెనెన్సు, నూతన పోస్ట్ ఆఫీస్ బ్రాంచీలు తోపాటు అనేక అభివృద్ధి పనులకు ముందడుగు పడింది.మెతుకు సీమ మెదక్ ప్రజల ఆశీస్సులతో, అండదండలతో, ఆదరాభిమానాలతో ఈ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా, శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిస్తున్నాను.

నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
గురువారం
26 జూన్,2025



# ప్రభుత్వ పాఠశాలలో చదవడం అదృష్టంగా భావించాలి

**మహబూబాబాద్ టౌన్ జూన్ 25, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ మండలంలోని వేమునూరు ప్రాథమికోన్నత పాఠశాలను జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు), న్యూ ఢిల్లీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పూర్వ విద్యార్థి డా. తాళ్లపల్లి మహేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కోసం అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. త్వరలో పాఠశాలకు ప్రింటర్ అందజేస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులతో మాట్లాడుతూ తాను కూడా ఈ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మంది సాధారణ కుటుంబాల విద్యార్థులను అద్భుత స్థాయికి తీసుకెళ్లిన వేదికలని, అలాంటి పాఠశాలలో చదవడం నిజంగా అదృష్టంగా భావించాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి ఉపేందర్ మాట్లాడుతూ తాళ్లపల్లి మహేందర్ ఈ పాఠశాలలో చదువుకొని దేశ రాజధానిలోని ప్రఖ్యాత జేఎన్‌యూలో అసోసియేట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదగడం గ్రామానికి గర్వకారణమన్నారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. మహేందర్ గతంలో కూడా పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో సహకరించారని గుర్తుచేశారు. ఇప్పుడు మరోసారి నవోదయ పుస్తకాలు అందించడమే కాకుండా, ప్రింటర్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్న మహేందర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, వెంకటేశ్వర్లు, అశ్విని, సుచరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదవడం అదృష్టంగా భావించాలి

### :జేఎన్‌యూ అసోసియేట్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మహేందర్



**మహబూబాబాద్ టౌన్ జూన్ 25, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ మండలంలోని వేమునూరు ప్రాథమికోన్నత పాఠశాలను జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు), న్యూ ఢిల్లీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పూర్వ విద్యార్థి డా. తాళ్లపల్లి మహేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కోసం అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. త్వరలో పాఠశాలకు ప్రింటర్ అందజేస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులతో మాట్లాడుతూ తాను కూడా ఈ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మంది సాధారణ కుటుంబాల విద్యార్థులను అద్భుత స్థాయికి తీసుకెళ్లిన వేదికలని, అలాంటి పాఠశాలలో చదవడం నిజంగా అదృష్టంగా భావించాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి ఉపేందర్ మాట్లాడుతూ తాళ్లపల్లి మహేందర్ ఈ పాఠశాలలో చదువుకొని దేశ రాజధానిలోని ప్రఖ్యాత జేఎన్‌యూలో అసోసియేట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదగడం గ్రామానికి గర్వకారణమన్నారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. మహేందర్ గతంలో కూడా పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో సహకరించారని గుర్తుచేశారు. ఇప్పుడు మరోసారి నవోదయ పుస్తకాలు అందించడమే కాకుండా, ప్రింటర్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్న మహేందర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, వెంకటేశ్వర్లు, అశ్విని, సుచరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీలను వితరణ చేసిన బొక్క భూపాల్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 25** రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, రెడ్డి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అయిన బొక్క భూపాల్ రెడ్డి 82వ పుట్టినరోజు సందర్భంగా ఇంద్రియాల, శివ రెడ్డిగూడెం, రామలింగంపల్లి గ్రామాలతో పాటు తహశీల్దార్ కార్యాలయంలో సుమారు 12 సిమెంట్ బెంచ్ లను తన వితరణ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ లో ఏర్పాటు చేసిన సిమెంట్ పెంచిన వితరణ లో భాగంగా నాయబ్ తాసిల్దార్ నాగేశ్వరరావు హాజరై బొక్క భూపాల్ రెడ్డి ని సన్మానించారు, పుట్టినరోజు సందర్భంగా ఈ విధంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు సమాజ సేవలో ఇలా పుట్టినరోజు పురస్కరించుకొని వృధా ఖర్చులు పోకుండా సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మాజీ సర్పంచ్ బండ కృష్ణ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి జిల్లా నాయకులు చింతల రామకృష్ణ పబ్బు యాదయ్య భీమ గాని నరసింహ , పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రజిత రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లో నారి రాజేందర్ .గ్రామస్తులు మొగిలిపాక శంకరయ్య గంగాపురం మల్లేశం బంధారపు శివ బద్దం బాల్రెడ్డి పెద్దమ్మ వెంకటరెడ్డి కేతావత్ కొమురయ్య, శ్రీశైలం ,మండల వెంకటయ్య, బంటుగణేష్, గంగాదేవి కొండల్, తదితరులు ఉన్నారు.

## యువత మత్తు పానీయాలకు బానిస కాకూడదు

### పెన్‌పహాడ్ ఎస్సై కాస్తాల గోపికృష్ణ

**పెన్‌పహాడ్, ప్రతినిధి జూన్, 25: నవభూమి** మండల పరిధిలోని దోస పహాడ్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై పెన్ పహాడ్ పోలీసు సిబ్బంది తో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ కాస్తల గోపికృష్ణ మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. మాదకద్రవ్యాల వల్ల ఏర్పడే అనర్ధాలు, దుష్ప్రభావాల గురించి తోటి స్నేహితులకు పిల్లలకు దీనిపై జాగృతం చేయాలి. విద్యార్థులు మంచి లక్షలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాలు చాలా ప్రమాదకరమైనవి వీటివల్ల అనారోగ్యం ఏర్పడి భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ అలవాటు ఉన్న వారి గురించి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# జల సంరక్షణకు అధిక ప్రాధాన్యత

◆ తాగు సాగు నీటికీ కొరత లేదు ◆ నీరు వృధా కాకుండా ప్రత్యేక చర్యలు ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ (25)** జల సంరక్షణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని,త్రాగు సాగు నీటికి కొరత లేకుండా,నీరు వృధా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.వివిధ శాఖల ద్వారా భూగర్భ జలాల సంరక్షణకై విస్తృతంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జలశక్తి అభియాన్ క్రింద నేషనల్ వాటర్ అవార్డ్స్- 2024 కొరకు కేంద్రం నుండి అధ్యయనకమిటీసభ్యులు కేంద్ర భూగర్భ జల శాఖ సైంటిస్ట్ డాక్టర్ ఎమ్ సుధీర్ కుమార్, భూగర్భ జల కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ చరణ్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలిసి జిల్లాలో భూగర్భ జల వనరుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు.ముందుగా జిల్లాలో ప్రధాన జలవనరులైన అశ్వరావు పల్లి,చిటకోడూరు,స్టేషన్ఘనపూర్ రిజర్వాయర్ల సామర్థ్యంతో పాటు సాగు త్రాగు నీటి వినియోగ వివరాలను కమిటీ సభ్యులకు పిపిటి. ద్వారా తెలిపారు. నీటి నిర్వహణలో చేపట్టిన కార్య కలాపాలను వివరిస్తూ,వివిధ శాఖల ద్వారా పటిష్టమైన కార్యాచరణరూపొందించిఅమలు పరుస్తున్నామన్నారు.నీటి పారుదల శాఖ ద్వారా ఆయకట్టు పెంపుదలకు కాకతీయ కాలువల మరమ్మతులతో లైనింగ్ పనులు చేపట్టామని నీరు వృధా కాకుండా పలుచర్యలుతీసుకున్నామన్నారుజల సంరక్షణ చర్యల వల్ల.తాగు, సాగునీరు సమృద్ధిగా ఉండటంతో జిల్లాప్రజలకుఎలాంటి ఇబ్బందులు లేవన్నారు.గ్రామ సభల్లో భూగర్భ జలాల ఆవశ్యకతను విస్తరిస్తున్నా మన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో వర్షపు నీటిని ఇంకింప చేసేందుకు ఇంకుడు గుంతలు నిర్మించామని,చెరువు, కాలువలు పూడికలు చేపట్టి.నీటి సంరక్షణ కృషితో ఆయకట్టు పెంపుదల కాలువలను పటిష్ట పరచడం ద్వారా సాగునీటి సరఫరాలో నీటి వృధాను అరికట్ట మన్నారు.నీరు పుష్కలంగా ఉండడంతో ఆయకట్టు పెరిగి ఈసారి గతంలో ఎన్నడు లేని విధంగా రబీ సీజన్లో ధాన్యం దిగుబడి అధిక మొత్తంలో వచ్చిందని రికార్డు స్థాయిలో ధాన్యంకొనుగోలుజరిపామన్నారు ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ తోటల సాగు విస్తీర్ణం పెంపుదల చేపట్టామని స్ప్రింక్లర్స్ డ్రిప్ పరికరాల వినియోగంతో నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.అన్ని గ్రామాలలో నర్సరీలు నిర్వహిస్తూ విస్తృతంగా అన్ని చోట్ల ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని.తద్వారా వర్షాలు బాగా పడేందుకు..నీటి సంరక్షణ దోహద పడేలాచేస్తున్నామన్నారు రిజర్వాయర్లో నిండా నీరు ఉండడంతో చేపల పెంపకంతో సుమారు 80వేల మంది మత్స్య కారులు లబ్ది పొందుతున్నారని జిల్లా నుండి అత్యధికంగా ఇతర ప్రాంతాలకు చేపలను ఎగుమతి చేస్తున్నారన్నారు రైతువేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి నీటి సంరక్షణ విధానాలపై అవగాహన పరుస్తున్నామని సేంద్రియ ఎరువు వినియోగంపై అవగాహన పరుస్తు ఉన్నామన్నారు.భూగర్భజలాలు ఇంకిపోకుండా ఇసుక కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నా మన్నారు.ఫ్రైడే ,డ్రైడే కార్య క్రమాలు చేపడుతున్నామని, నర్సరీలు, గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా మొక్కలకు నీటిని సరఫరా జరుగుతుందని అన్నారు. ఈసమావేశంలోడిఆర్డిఓవసంత, నీటిపారుదల ఎస్.ఈ. సుధీర్ వ్యవసాయం మత్సశాఖ ఇతర శాఖలకిచెందినఅధికారులు పాల్గొన్నారు.

# కేసముద్రం అభివృద్ధికి కాలడ్డేస్తున్నది ఎవరూ?

- ◆ పెద్దలు చేయి అందించినా అందుకోవడంలో ఫెయిల్
- ◆ నిధులు మంజూరైన అడ్డుపడుతున్న గ్రహకులు ఎవరు
- ◆ పాలిటెక్నిక్ కాలేజీ సాంక్షన్ అయినా కదిలికలు శూన్యం
- ◆ మున్సిపాలిటీ విస్తరణకు మోక్షం కరువు

**కేసముద్రం నవభూమి :-** అవకాశాలు మెండుగా ఉన్నా అందిపుచ్చుకోవడంలో నాయకులు వెనుకబడుతున్నారు.నేతల వర్గాల విభేదాలతో అందివచ్చిన అవకాశాలు అక్కరకు రాకుండా పోతున్నాయి.నిత్యం సీఎం వెంటే ఉండేనాయకుడే తోడుండగా.. అభివృద్ధి పనుల నిర్మాణంలో లోకల్ లీడర్లు ఎందుకో వెనకబడుతున్నారు.అవసరాలను గుర్తించి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ సౌకర్యాలను మంజూరు చేసినా, నేతల మధ్య లౌక్యం లేని కారణంగా ఏ ఒక్క పని ముందుకు కదలట్లేదు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మున్సిపాలిటీగా అవతరించింది. అనతికాలంలోనే మండల కేంద్రానికి నిత్యవసర సౌకర్యాలైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా.. మండల కేంద్రానికి డిగ్రీ కాలేజీ, ఫైర్ స్టేషన్, సెంట్రల్ లైటింగ్ లాంటి పనులకు గ్రాంట్స్ రిలీజ్ చేసింది. మండల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే సదుద్దేశంతో.. 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని మంజూరు చేసింది.మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విస్తరించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతే కాదు.. ప్రభుత్వం మండల కేంద్రంలోని రెండు గ్రామాలకు కేవీ సబ్ స్టేషన్లు మంజూరు చేసింది. అయితే.. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్న చందంగా.. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు నిధులు రిలీజ్ చేసి, ఉత్తర్వులు ఇచ్చినా నియోజకవర్గంలోని నాయకుల మధ్య సమన్వయం లోపం కారణంగా ఒక్క పని అంటే ఒక్క పని కూడా ముందుకు కదలట్లేదు. ఒక్క అడుగు ముందుకు పడట్లేదు. సీఎం రేవంత్ రెడ్డితో నిత్యం వెన్నంటే ఉండే కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ, మానుకోట మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సొంత ప్రాంతం కేసముద్రం. ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. మండల కేంద్రానికి అవసరమైన ఎన్నో సౌకర్యాలను గుర్తించి మంజూరు చేయించడంలో అహర్నిశలు కష్టపడుతున్నారు. అయితే వీటిని సద్వినియోగం చేసుకోవడంలో కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారనే చెప్పాలి. ఎన్నో ఏళ్లుగా చూస్తున్న ఆస్పత్రి విస్తరణ జరిగి 50 పడకల ఆస్పత్రికి గ్రాంట్స్ రిలీజ్ అయినా.. నేటికి అందుకు తగ్గ పనులు మొదలు కాలేదు. అటు ఫైర్ స్టేషన్ పరిస్థితి అంతే. ఉప్పరపల్లి, కేసముద్రం విలేజ్ గ్రామాలకు 33/11 కేవీ సబ్ స్టేషన్‌లు మంజూరు అయినా వాటి పనులు ముందుకు కదలట్లేదు. నెలలు గడుస్తున్నా ఎక్కడి గొంగలి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. మండల కేంద్రంలోని బంజారా బిడ్డలకు మేలు చేయాలని పేద బిడ్డలకు అండగా ఉండాలని విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పాలిటెక్నిక్ కాలేజీ మంజూరు చేసింది. అయితే ఈ కాలేజీ నిర్మాణానికి ఒక్క అడుగు ముందు పడలేదు. ఇలా ఎన్నో పనులు మంజూరు అయి ప్రారంభానికి నోచుకోకపోవడానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల వర్గ పోరే ప్రధానకారణమా అనే విమర్శలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వర్గపోరు తారా స్థాయికి చేరడంతో.. ఆ ప్రభావం మండల కేంద్రంలోని అభివృద్ధి పనులపై పడిందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్ చొరవ తీసుకొని అనైక్యతను గుర్తించి ఐక్యతను తీసుకురావాలని సామాన్య కార్యకర్తలు కోరుతున్నారు. పేనుకు పెత్తనమిస్తే నెత్తంతా కొరిగినట్టు... అర్హత, అనర్హత చూడకుండా నాయకులకు బాధ్యతలు అప్పగించడం వల్ల.. నేడు అభివృద్ధి పనులు జరగక.. కేసముద్రం ప్రజలు నష్టపోతున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. అటు ప్రభుత్వంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న వేం నరేందర్ రెడ్డి సైతం ఒకసారి నాయకులను మందలిచ్చి అభివృద్ధి పనులను ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న మాట స్థానికంగా బలంగా వినిపిస్తోంది. మరి అభివృద్ధి పనులు ముందుకు సాగున లేక నీటి మూటలుగానే మిగిలిపోవునా వేచి చూడాల్సిందే మరి.

# విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం

**దండేపల్లి-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేకదృష్టి సారి స్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు అన్నారు. దండేపల్లి మండల కేంద్రం సమీపంలోగల కర్ణపేటలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈవో యాదయ్యతో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యాలయ సిబ్బంది పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులను ఇబ్బంది పెడితే ఎంతటివారైన సహించేది లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించి, వారికి మంచి విద్యాభోధన అందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థినులు క్రమశిక్షణతోపాటు పోటీతత్వంతో చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సర్కార్ బడిలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వం కూడా కార్పొరేట్ స్థాయి తరహాలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పేద విద్యార్థులకోసం కోట్లాది రూపాయాలు వెచ్చించి పాఠశాలల అభివృద్ధికి పాటుపడుతోందని వివరించారు. వెనుకబడిన విద్యార్థినులపై ఉపాధ్యాయులు ప్రత్యే శ్రద్ధ వహించాలన్నారు.సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం భోజనంలో మెనూ పాటించకుండా విద్యార్థు లను అర్థాకలితో ఉంచుతూ వారిపట్ల దురు సుగా ప్రవర్తిస్తున్న విద్యాలయ ప్రత్యేకాధికారి, ముగురు సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాలయంలో ఎస్‌వోతో పాటు టీ చింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని విచారించి వివ రాలు సేకరించారు. ఉదయం వేళలో తమతో దురుసుగా ప్రవర్తిస్తూ నానాబూతులు తిడుతూ మెనుప్రకారం భోజనం పెట్టడం లేదని ఎమ్మెల్యే ఎదుట విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమతోనే టాయిలెట్స్ గ్రౌండ్‌వాటర్ ట్యాంక్ లను తదితర పనులు చేయిస్తున్నారని వివరించారు. దీంతో ఎమ్మెల్యే, డీడిఈవో ఎస్‌వో, సిబ్బం దిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ అనం తరం ఎస్‌వో, బాధులైన ముగ్గురు సిబ్బందిని వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని ఎమ్మెల్యే డిఈవోకు సిఫారసు చేయడంతో నివేదికను జిల్లాకలెక్టర్‌కు పంపించారు. బాధ్యులైన సిబ్బం దిని స్కూల్‌నుంచి వెళ్లిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా సెక్టోరియల్ అధికారి సత్య నారాయణమర్తి, ఎంఈవో చిన్నయ్యను స్కూల్ ను పర్యవేక్షించమని డీఈవో ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో విజయప్రసాద్, ఎంఈవోదుర్గం చిన్నయ్య, ఏఎం సీ చైర్మన్ దాసరిప్రేమ్‌చందు, ఆర్‌జీపీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, మాజీ ఎంపీ పీ గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి



**చేగుంట జూన్ 25 నవభూమి** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకసారి మత్తు పదార్థాలు అలవాటు పడితే అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, వాటికి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాలు తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, కావున విద్యార్థులు వాటి పట్ల అవగాహన కలిగి, వాటికి దూరంగా ఉండాలని, ఆన్లైన్ బెట్టింగ్ కూడా దూరంగా ఉండాలని, మీ తల్లిదండ్రులకు కూడా ఇటువంటి అలవాట్లకు దూరంగా ఉండేటట్లు చూడాలని, అదేవిధంగా నేడు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, వాటి పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల విద్యాధికారి నీరజ,చేగుంట ఎస్సై 2 బిక్య నాయక్, రఘుపతి,రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి, శారద, చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, రావుల వెంకటేష్, రేఖ, సురేందర్, రాధా, రమ,రమాదేవి, సరస్వతి, భవాని,శ్రీవాణి, ఉమా, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం సరికాదు

### నిందితులను గుర్తించి కటిన చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్



**కాటారం,జూన్ 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బుధవారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై మంగళవారం సాయంత్రం కొంత మంది కలసి దాడి చేయటం సరి కాదని అన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై దాడులు నిరంతరం కొన సాగుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడాలే తప్ప,దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసు కోవాలని వారు పోలీసులను కోరారు.లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని పీక కిరణ్ పిలుపునిచ్చారు.

## ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### కాటారం డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు

### పెండ్యాల రంజిత్ కుమార్



**కాటారం,జూన్ 24 నవభూమి ప్రతినిధి:**ములుగు జిల్లా తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై దాడిని కాటారం డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పెండ్యాల రంజిత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఆంధ్రజ్యోతి పత్రికలో వార్త రాసినందుకు కొందరు వ్యక్తులు జీర్ణించుకోలేక ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ పై దాడి చేయడం జరిగిందని,ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.సమాజంలో జరుగుతున్న అవకతవకల ను,లోపాలను వెలికి తీసే జర్నలిస్టులపై సైతం దాడులు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు.విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులపై దాడులు చేయడం అప్రజాస్వామిక చర్య అని దాడులు చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాడు.ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని,దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకపోతే మరెవరికి స్వేచ్ఛ ఉంటుందని,ఇలా దాడులు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించాడు.

## పోచంపల్లిలో విదేశీ మీడియా ప్రతినిధుల బృందం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 25** పోచంపల్లి చేనేత వస్త్ర కళ తీరును తెలుసుకోవడానికి హైదరాబాద్లోని మర్రి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 15 దేశాలకు చెందిన 30 మంది విదేశీ ప్రతినిధుల బృందం సభ్యులు మంగళవారం పోచంపల్లిని సందర్శించారు. వీరు స్థానిక టూరిజంలో చేనేత మ్యూజియాన్ని సందర్శించి అనంతరం చేనేత కార్మికుల గృహాలను పరిశీలించారు ఇక్కడ కార్మికులు చేస్తున్న ఇక్కత్ పనిని వారు అధ్యయనం చేశారు. అనంతరం చేనేత సహకార సంఘంలో కార్మికులు కనిపిస్తున్న పనితీరు తో పాటు చేనేత వస్త్రాల ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత కళ వస్త్ర వైభవం ఎంతో అద్భుతంగా ఆకట్టుకుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎంది హెచ్‌ఆర్డి సంస్థ నోడల్ ఆఫీసర్ సురేష్ కుమార్ ,తో పాటు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు ఉన్నారు.



నవభూమి
www.navabhoomi.in


## రాబోయే స్థానిక సంస్థలలో గులాబీ జెండా ఎగరవేయాలి



**పాలకుర్తి నవభూమి జూన్ 25** బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు..జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి, బిక్య నాయక్ తండా, హట్య తండా గ్రామాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించగా,ఈ సన్నాహక సమావేశం పలు గ్రామాల్లో మల్లంపల్లి, బిక్య నాయక్ తండా, హట్య తండాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న, గుగులోత్ ధర్మ వెంకన్న, మనోహర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా,పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మల్లంపల్లి గడ్డ పైన గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాంది పలుకుతాయన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల వంటి కార్యక్రమాలు స్థానిక సంస్థల స్టంట్ లు అని కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోయారన్నారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ బానోత్ మహేందర్ నాయక్,మాజీ సర్పంచ్ మహేందర్ నాయక్, మాజీ ఎంపీటిసి లు వసంత జిమ్మిలాల్,తాళ్లపల్లి సైదులు,గ్రామ ఇంచార్జ్ లు,బీరెల్లి రవివర్మ,వంగల సోమయ్య, ముఖ్య నాయకులు నర్సిరెడ్డి, రాజన్న, పోశాల పవన్ గౌడ్,మున వెంకన్న,జి.మధు, అజ్మీరా వెంకన్న, రఘుపాల్, తాళ్లపల్లి యాకయ్య, సానిక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల దినసరి కూలీ రేట్లు పెంపు



**మిర్యాలగూడ నవభూమి జూన్ 25:-** మిర్యాలగూడ రైస్ మిల్లులలో పని చేస్తున్న దిన కూలీల రేట్లను పెంచేందుకు రైస్ మిల్లర్స్ అంగీకరించారని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షుడు ఘంటా సంతోష్ రెడ్డిలతో వివిధ కార్మిక సంఘాల నాయకులు బుధవారం సమావేశం జరిపి చర్చల్లో దినసరి కూలీ 555 రూపాయలుండగా మరో 65 రూపాయలు పెంచేందుకు, ఆదివారం పని చేస్తే అదనంగా ఇచ్చే 90 రూపాయలను వంద రూపాయలకు, సంవత్సరానికి గతంలో బోనస్ రూ,2,000లు ఉండగా ప్రస్తుతం రూ.2300లకు పెంచేందుకు అంగీకరించారు. సమావేశంలో టీఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.అంజిబాబు, దినసరి కూలీల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వెంకన్న, పిచ్చయ్య, కనకయ్య, సుమన్, శంకర్ పాల్గొన్నారు.

## శ్రీకాంత్ రెడ్డిపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన

### కాటారం అంబేద్కర్ కూడలిలో నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన



**కాటారం,జూన్ 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బుధవారం రోజున ములుగు జిల్లా తాడ్వాయి లో జర్నలిస్ట్ శ్రీకాంత్ పై కొందరూ వ్యక్తులు దాడి చేసిన సంఘటనకు నిరసనగా కాటారం డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా సంఘాల ఆద్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో రహదారికి అడ్డంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా కాటారం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల రంజిత్ కుమార్ మాట్లాడుతూ..ములుగు జిల్లా తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నాడు.ఆంధ్రజ్యోతి పత్రికలో వార్త రాసినందుకు కొందరు వ్యక్తులు జీర్ణించుకోలేక ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ పై దాడి చేయడం జరిగిందని,ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.సమాజంలో జరుగుతున్న అవకతవకలను,లోపాలను వెలికి తీసే జర్నలిస్టులపై సైతం దాడులు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు.విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులపై దాడులు చేయడం అప్రజాస్వామిక చర్య అని దాడులు చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాడు.ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని,దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని ప్రజాస్వామ్యం లో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకపోతే మరెవరికి స్వేచ్ఛ ఉంటుందనీ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల,డివిజన్ జర్నలిస్టుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన



**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 25( నవభూమి)** మండల పరిధిలోని లింగాల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి స్థల పరిశీలన చేసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రణపంగ శ్రవణ్ పూలే పాల్గొన్నారు ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు రాజేష్ రణపంగ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిర్మించడానికి ముందుకొచ్చిన యువతకి మరియు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఆయన యొక్క స్ఫూర్తిని మరియు ఆయన యొక్క ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జానయ్య భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం అధ్యక్షులు రణపంగ సైదులు మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ పండు,వేణు, ప్రేమ్ గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**కాగజ్‌నగర్, నవభూమి:-** నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలో పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. ప్రతీ నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.దహెగాం: ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు వరం అని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. శనివారం దహెగాం మండలంలోని కోత్మీర్, రాళ్లగూడ, ఇట్యాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇళ్లులేని నిరుపేదలు దళారులను నమ్మి మోస పోవద్దని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్ జయలక్ష్మి, టి.శ్రీరామరావు, గంగమ్మ బ్రాహ్మయ్య, శ్రీనివాస్, రమేష్, ఎంపీడీఓ అల్బర్ట్ పాల్గొన్నారు.

### సరైన వయస్సు వచ్చిన తర్వాతే వివాహాలు

# లేకుంటే అనేక సమస్యలు












**మిర్యాలగూడ నవభూమి జూన్ 25:-** సరైన వివాహ వయస్సు వచ్చిన తర్వాత వివాహం చేసుకోవాలని లేకుంటే శారీరక, ఆరోగ్య, ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం దుబ్బతండా మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలో కలెక్టర్ త్రిపాఠి సమక్షంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో బాలికలకు బాలికా సాధికారిత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, విద్య ప్రాముఖ్యత గురించి, ఋతుక్రమ సమస్యలు, బాల్యవివాహాల నివారణ మొదలగు అంశాలపైన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండే వరకు, అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని, ఆ విధంగా కాకుండా సరైన వయస్సు రాకముందు వివాహం చేసుకుంటే వివిధ రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిల్లలు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని అవగాహన కల్పించి, సమాజంలో సమస్యల గురించి వివరించి వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని వివరించారు. బాలికలకు సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ పైన అవగాహన కల్పించి, పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, బాలికలు ఎదుర్కొనే ఋతుక్రమ సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. బాలికలు శ్రద్ధగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొంది, లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడుతూ బాలికల వ్యక్తిగత పరిశుభ్రత గురించి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలు, అదేవిధంగా సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఐసిపిఎస్ బాధ్యులు వెంకన్న మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలపైన అవగాహన కల్పించి, హెల్ప్ లైన్ నంబర్స్ 1098 గురించి, పిల్లలపైన లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం (పోస్కోచట్టం) గురించి,మాదక ద్రవ్యాల నివారణపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి చరిత ఎంఈఓ ఎల్.బాలునాయక్, ఎడ్యుకేషన్ ఆఫీసర్ సరస్వతి, డాక్టర్ రవికుమార్,ఆలగడప పిహెచ్సి డాక్టర్లు మొయిద్, రూపశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వాణి, నజీమా బేగం మొహ్మద్ ,పద్మ, లీలాకుమారి, నాగమణి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఉపాధ్యాయులు డిసిపిఓ గణేష్, ఐసిపిఎస్ వెంకన్న , రమణి ఆశ్రీత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కవిత, చిన రాయుడు బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్ సక్కు, భవాని, విద్యార్థినిలు మొదలగువారు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్యను విధ్వంసంచేసే

# విధానాలను వ్యతిరేకించండి

◆ **టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత**

**మహబూబాబాద్ టౌన్ జూన్ 25, నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో జూన్ 27న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం (టి.పి.టి.ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత పిలుపునిచ్చారు.ఈ మేరకు ధర్నాకు సంబంధించిన కరపత్రాలను మహబూబాబాద్‌లోని టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య పట్ల నేరపూరిత నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని, ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ ప్రజలకు విద్యను దూరం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయకరణను వేగవంతం చేసిందని, తెలంగాణలో గత ప్రభుత్వ విధానాలను ప్రస్తుత పాలకులు కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యా రంగానికి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ విద్యను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు.రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, పబ్లిక్ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరిట తీసుకొస్తున్న మార్పులు దళితులు, ఆదివాసీలు, నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలకు విద్యను అందుబాటులో లేకుండా చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తిరోగమన విధానాలకు వ్యతిరేకంగా ధర్నాలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ సమావేశంలో టి.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, డి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజు, టి.పి.టి.ఎఫ్ నాయకులు బొల్లం శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్, గణపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు మునగాల మహేష్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్, ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు ఆబోతు అశోక్, ఉపాధ్యాయులు ఎన్. నరసింహారావు, బి. మంగీలాల్, సోమ రవి, జీ. నాగరాజు, ఎస్.కె. ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



## సంఘ బంధం నూతన కమిటీని ఏర్పాటు చేయాలి

◆ **ప్రత్యక్ష ఎన్నికల నిర్వహించడంలో ఏపీఎం జాప్యం**
◆ **సిబ్బందిని నిర్బంధించి కార్యాలయంకు తాళం వేసి సభ్యులు నిరసన**
◆ **ఏపిఎమ్ నీ వెంటనే సస్పెండ్ చెయ్యాలి**
◆ **డ్వాక్రా మహిళలు గ్రూపు సభ్యులు**

**పెన్ పహాడ్ ప్రతినిధి మండలం, జూన్ 25(నవభూమి)** పెన్ పహాడ్ మండల పరిధిలోని ధర్మాపురం గ్రామములో మహిళలు సాధికారిత సాధించే దిశగా ప్రభుత్వం అందిస్తున్న పలు డ్వాక్రా పథకాలు ప్రజలకు అందకుండా ధర్మాపురం గ్రామములో మూడు నెలల నుండి డ్వాక్రా గ్రూపుల నుండి డబ్బులు కట్టుకోకుండా డ్వాక్రా గ్రూపు గ్రామ నూతన అధ్యక్షురాలుని ఎన్నుకోకుండా పెన్ పహాడ్ మండల ఏపీఎం జాప్యం చేస్తూ గ్రామానికి వెళ్లకుండా డ్వాక్రా నూతన కమిటీ నీ ఎంపిక చెయ్యక పోవటం వల్లన డ్వాక్రా గ్రూపు సబ్యులు ఎవరికి డబ్బులు కట్టాలో తెలియక .ఇప్పటికీ మూడు నెలల నుండి ఇదే తంతు జరుగుతుంది ఒకే సారి డబ్బులు కట్టాలి అంటే రోజు వారి కూలి పనులు చేసుకొని నెల నెల కట్టేవాళ్ళుము ఒకే సారి కట్టాలి అంటే మా వల్ల కాదు అని డ్వాక్రా మహిళలు వాపోతున్నారు.ఇప్పటికి రెండు మూడు సార్లు మండల ఎపిఎమ్ నీ కలిసి గ్రామానికి నూతన డ్వాక్రా కమిటీని ఏర్పాటు చెయ్యాలని మొరపెట్టుకున్నా ఫలితం లేదని డ్వాక్రా మహిళలు వాపోతున్నారు.ఈ రోజు డ్వాక్రా మహిళలు మండల కేంద్రంలో నీ ఆఫీస్ కు తాళం వేసి వెంటనే ధర్మాపురం గ్రామములో డ్వాక్రా గ్రూపు నూతన కమిటీ నీ ఎంపిక కోసం ఎపిఎం . వెంటనే స్పందించి మా యొక్క గ్రామానికి వచ్చి రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా కమిటీని అందరి సమక్షంలో ఏర్పాటు చెయ్యాలని డ్వాక్రా మహిళలు ఆఫీస్ కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు . మేము గత ఇరవై రోజుల క్రితం డిఆర్డిఎ . పిడి అప్పారావు కు సంబంధం ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రం ఇచ్చిన ఈ నెల 14 వ తారీకు న వచ్చి నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు కానీ ఏపీఎం అజయ్ పిడి కూడా రానివ్వకుండా అధికారులను తప్పుదోవ పట్టిస్తూ నూతన కమిటీని ఎన్నుకోకుండా జాప్యం చేస్తూ డ్వాక్రా మహిళల మధ్య గ్రామములో గొడవలు సృష్టిస్తూ గొడవలకు కారణము అవుతున్నారు మండల ఏపీఎం అజయ్ కావున మండల జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఏపీఎం అజయ్ మీద చర్యలు తీసుకొని గ్రామంలో నూతన కమిటీని ఏర్పాటు చెయ్యాలని డ్వాక్రా మహిళలు వాపోతున్నారు.

## విద్యను విధ్వంసం చేసే కుట్రను విరమించుకోవాలి



**మహాముత్తారం జూన్ 25 నవభూమి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను విధ్వంసం చేయడానికి పూనుకున్నాయని, వారు అనుసరిస్తున్న వైఖరిని మానుకోవాలని డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఐత తిరుపతి అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వంపై వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదేవిధంగా కొనసాగిస్తున్నదని, తమ మేనిఫెస్టో విద్యారంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తానని చెప్పి గత రెండు బడ్జెట్లలో కేటాయించినది 7.6% కి మించి లేదు అన్నారు. ఫలితంగా అన్ని స్థాయిలలో ప్రభుత్వ విద్య బలహీన పడుతున్నదని, అందరికీ సమాన విద్య లేనిదే సమ సమాజం సాధ్యం కాదని ఆయన అన్నారు.
ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీఖున హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు. ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాకు, విద్యార్థి సంఘాలు, విద్యాభిమానులు సంఘాలకు అతీతంగా ఎక్కువమంది హాజరై ధర్నాను విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జాటోత్ రాంసింగ్, విజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్, జిల్లా కౌన్సిలర్స్ దేవ్ సింగ్,కమిటీ సభ్యులు తిరుపతి,విజయకుమార్, అపర్ణ ,కవిత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రేపే కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమీక్ష సమావేశం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి



**కాటారం,జూన్ 25 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రేపు అనగా తేది.27/06/2025 శుక్రవారం రోజున కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దిద్దిళ్ళ శ్రీనుబాబు, తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,భూపాలపల్లి జిల్లా అబ్జర్వర్ లింగాజి లు పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మండల,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాడు.

## రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టిన అరుణ్ తేజ్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 25:-** మిర్యాలగూడ పట్టణంలోని రెండో జూనియర్ సివిల్ జడ్జిగా వి. అరుణ్ తేజ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఏ.భూపతిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఆయనకు స్వాగతం పలికి బొకే అందించారు. కోర్టులో కేసులను న్యాయవాదులు, సిబ్బంది సమన్వయంతో సత్వర పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ లున్నారు.

## యువ వికాసం మరింత జాప్యం

**బెజ్జూరు, నవభూమి:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో మరింత జాప్యం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 2న తొలి విడత కింద రూ.లక్షలోపు యూనిట్లను మంజూరు చేస్తామని ప్రకటించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఆఫ్‌లైన్‌లో విచారణ పూర్తి చేశారు. అర్హులను ఎంపిక చేశారు కానీ అమలులో ఆలస్యం జరుగుతోంది. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకానికి అంచనాలకు మించి దరఖాస్తులు వచ్చాయి. ఈ క్రమంలో అర్హులకే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తులను పునఃపరిశీలన చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. దీంతో రాజీవ్ యువ వికాసం పథకం అమలులో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ పథకానికి సంబంధించి రుణ లక్ష్యం తక్కువగా ఉండటం, దరఖాస్తులు ఎక్కువగా ఉండటంతో ఇప్పట్లో ఈ పథకం పట్టాలపైకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. రాయితీపై రూ.50వేల నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు రుణాలు అందించాలనే ఉద్దేశంతో యువత నుంచి నెల కిందట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు వేర్వేరుగా దరఖాస్తులు స్వీకరించాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 28,116దరఖాస్తులు వచ్చాయి.



## కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా బండ మాధురి

**రామగిరి, జూన్ 25 నవభూమి న్యూస్:**రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కల్వచర్ల గ్రామ ఉపసర్పంచ్ గా సేవలు అందించి అనారోగ్యం కారణంతో శివైక్యం అయిన బండ ప్రసాద్ కూతురు తన నాన్న సేవ వారసత్వాన్ని అందిపుచ్చుకొని తను చదువుకొన్న న్యాయవాది వృత్తి ద్వారా న్యాయ సేవ చేయడానికి బండ మాధురి ముందుకు రావడం జరిగింది.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో చురుగుగా పాల్గొనడం జరుగుతుంది.ఈరోజు హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రి పదవి దూదిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దూదిళ్ళ శ్రీను బాబు ఆశీస్సులతో టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ చేతుల మీదుగా హైకోర్టు ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్ టి ఐ జాయింట్ కన్వీనర్ గా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి సహాయం చేస్తామని అలాగే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొంటానని తెలుపుతూ ఇట్టి నియమానికి కృషి చేసిన సింగరేణి అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వచర్ల గ్రామానికి చెందిన బండ మాధురి నియామకం పట్ల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన

# చదువులు సాగేదెలా ?

**మంచిర్యాల, నవభూమి:-** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా సమస్యలు ఇంకా విద్యార్థులను వేధిస్తూనే ఉన్నాయి. బడిబాట కార్యక్రమంతో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో భారీగా విద్యార్థులు చేరారు. అయినప్పటికీ ముఖ్యమైన సమస్యలు ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని వేధిస్తున్నాయి. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు అదనపు భారం మోయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఓ వైపు పాఠ్యాంశ సంబంధిత విధులు నిర్వహిస్తుండగా, అదనంగా మధ్యాహ్న భోజన నిర్వహణ బాధ్యతలు కూడా మోయాల్సి వస్తోంది. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభించిన మన ఊరు- మనబడి పథకం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు సైతం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మధ్యాహ్న భోజనంలో నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుండటంతో అకాడమిక్ పనులు నిర్వహించవలసిన ప్రధానోపాధ్యాయులు పూర్తిగా మధ్యాహ్న భోజనం నిర్వహణపై దృష్టి సారించాల్సి వస్తోంది. ఆహారంలో నాణ్యత లేకపోయినా, మెనూ పాటించకపోయినా, ఆహార కల్తీ జరిగి విద్యార్థులు అనారోగ్యం పాలైనా ప్రధానోపాధ్యాయుల్ని బాధ్యులను చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అదనపు బాధ్యతలు ప్రధానోపాధ్యాయులకు కత్తిమీద సాములా తయారయ్యాయి. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం, సరుకుల ధరలకు అనుగుణంగా రేట్లు పెంచకపోవడం వంటి సమస్యలతో నిర్వాహకులు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే పరిస్థితి లేదు. దాని ఫలితం తమపై ప్రభావం చూపనుండటంతో ప్రధానోనాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నిలిచిన మన ఊరు-మన బడి...ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు తొలగించడానికి గత ప్రభుత్వ హయాంలో మన ఊరు-మన బడి పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ నిధులతో పనులు చేపట్టవలసి ఉంది. ఇందులో అదనపు తరగతి గదుల నిర్మాణం, వంట గదుల నిర్మాణం, ప్రహరీలు, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, గేట్ల ఏర్పాటుతోపాటు అవసరమైన చోట మరమ్మతు పనులు చేపట్టవలసి ఉంది. పథకం కింద జిల్లాలో మొత్తం 246 పాఠశాలలను ఎంపిక చేయగా, రూ. 56 కోట్లకు పరిపాలనా అనుమతులు కూడా మంజూరయ్యాయి. ఇందులో దాదాపు రూ. 22 కోట్లతో 134 పాఠశాల పనులు పూర్తికాగా, మిగిలిన సొమ్ము చెల్లించకపోవడంతో మరో 112 పాఠశాల్లో పనులు నిలిచిపోయాయి. మిగిలిన నిధుల కోసం విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి విన్నవించారు. ఆ నిధులు విడుదల అయితే తప్పా.... మిగిలిపోయిన పనులు పూర్తయ్యే అవకాశాలు లేవు.మెనూ అమలు కష్టమేనా? మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మెనూ అమలు చేయడం కష్టసాధ్యమనే అభిప్రాయాలు ఉన్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా సరుకుల రేట్లు పెంచకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మెనూ ప్రకారం భోజనంలో భాగంగా వారానికి మూడు రోజులు గుడ్డు, రెండు రకాల కూరగాయలు, సాంబారు, వారంలో ఒకరోజు వెజ్ బిర్యాణీ, కిచిడీ అందించాల్సి ఉంది. ఈ మెనూ పాటిం చాలంటే ఒక్కో విద్యార్థికి రోజుకు కనీసం 15 రూపాయల వరకు ఖర్చవుతుందని అంచనా. ప్రభుత్వం చెల్లి స్తున్నది రూ. 6.10 పైసలు మాత్రమే కావడంతో ఇబ్బందులు పడుతున్నట్లు నిర్వాహకులు చెబుతున్నా రు. అలాగే గుడ్డు ధర మార్కెట్‌లో ప్రస్తుతం రూ. 6.30 పైసలు ఉండగా, ప్రభుత్వం ఆరు రూపాయలు చెల్లి స్తోంది. ప్రైమరీ విద్యార్థులకు 15 రూపాయలు, హైస్కూల్ విద్యార్థులకు 20 రూపాయల చొప్పున మెనూ చార్జీలు పెంచితే నాణ్యమైన భోజనం అందిం చేందుకు



వెసులుబాటు ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గత విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి, ఏప్రిల్ నెలల బిల్లులు పెండింగులో ఉన్నాయి. అలాగే కోడిగుడ్ల బిల్లులు దాదాపుగా ఐదు నెలలవి రావాల్సి ఉన్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. వాటితోపాటు నెలవారీ వేతనాలు కూడా మార్చి, ఏప్రిల్ నెలలవి బకాయి ఉన్నాయి. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నెలకు మూడు వేల రూపాయల వేతనం ఇవ్వాల్సి ఉంది. గత సంవత్సరం నవంబరు నుం చి ఏప్రిల్ వరకు ఆరు నెలల పాటు పాఠశాలల్లో అల్పాహా రం సౌకర్యాన్ని ప్రభుత్వం క ల్పించింది. ఇందుకు గానూ ప్రతిరోజు ఒక్కో విద్యార్థికి 10 రూపాయల చొప్పున మధ్యాహ్న భోజన నిర్వాహకులకు చెల్లించాల్సి ఉండగా, ఆరు నెలలకు సంబంధించిన ఆ బిల్లులు కూడా చెల్లిం చలేదని చెబుతున్నారు.జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 535, ప్రాథమికోన్న త పాఠశాలలు 116, ఉన్నత పాఠశాలలు 98 ఉన్నాయి. వాటిలో 37,171 మంది విద్యార్థులు చదువుతుండగా, వారందరికీ మధ్యాహ్నభోజనం అందించవలసి ఉన్నది. బిల్లులు సక్రమంగా అందకపోవడం, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మార్కెట్‌లో సరుకులు రాకపోవడంతో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంలో సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ప్రాథమిక పాఠశాలల సమస్యలు తీరెదెన్నడు? ప్రాథమిక పాఠశాల్లో సమస్యలు ఎప్పుడు తీరుతాయో తెలియని పరిస్థితులు ఉన్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అదనపు ఉపాధ్యాయుల నియామ కం చేపట్టవలసి ఉంది. సింగిల్‌టీచర్ ఉన్నచోట సెలవు పెట్టినప్పుడు ఇతర పాఠశాలల నుంచి డిప్యూ టేషన్‌పై సర్దుబాటు చేస్తున్నారు. 60మంది విద్యార్థులు ఉన్నచోట ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉంది. అదే 60 మంది లోపు విద్యార్థులు ఉన్నచోట కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఆ ఇద్దరే ఐదు తరగతులకు బోధించాల్సి వస్తున్నది. ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తు న్నాయి. ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయితేనే అవి మనుగడ సాధించే అవకాశాలు ఉంటాయి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలనే విజ్ఞప్తులు ఉన్నాయి.

## వికారాబాద్ జిల్లా నూతన బీఎస్పీ పార్టీ కార్యాలయం ప్రారంబోత్సవం



**వికారాబాద్ నవభూమి:-** ఈరోజు వికారాబాద్ జిల్లా బిఎస్పీ పార్టీ కార్యాలయం ప్రారంబోత్సవం జిల్లా ఇంచార్జ్ సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కో ఆర్డనేటర్ దాగిల్ల దయానంద్ రావు ప్రారంభించడం జరిగింది.వికారాబాద్ జిల్లా బిఎస్పీ పార్టీ ఇంచార్జ్ సయ్యద్ అమీర్ గారి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏనుకోబడింది.వికారాబాద్ జిల్లా బీవీఫ్ ప్రధాన కార్యదర్శి గా ఎనికైనా మహేష్,పరిగి అసెంబ్లీ అధ్యక్షులు శేనప్ప,కొండంగల్ అసెంబ్లీ అధ్యక్షులు కృష్ణ,. ఈ కార్యక్రమం లో,వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ సయ్యద్ అమీర్,జిల్లా అధ్యక్షులు తలారి నరేందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభాకర్,వికారాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మహేందర్,అసెంబ్లీ ఉపఅధ్యక్షులు రాజేష్,వికారాబాద్ జిల్లా బిఎస్పీ పార్టీ మహిళా నాయకురాలు ఉదండ సువర్ణ, కోట్ పల్లి మండలం అధ్యక్షులు ఉప్పరి ఉదయ్ కుమార్ దితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి



**మంచిర్యాల నవభూమి:-** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను సూచించారు. నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి, లక్షెట్టిపేట, మందమర్రి, జైపూర్, హాజీపూర్, నస్పూర్, మంచిర్యాల, టేకుమట్ల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజే శారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 49 దరఖాస్తులు అందాయన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.ఒలింపిక్ రన్‌లో పాల్గొన్న కలెక్టర్ మంచిర్యాలక్రైం, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఒలింపిక్ సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కుమార్ దీపక్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా డీవైఎస్‌వో హన్మం తురెడ్డి ఆద్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ నిర్వహించిన 39వ ఎడిషన్ ఒలింపిక్ రన్ స్థానిక ఐబీ నుంచి ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొ న్నారు. ఐబీలో ప్రారంభమై మంచిర్యాల పట్టణంలో పురవీధుల గుండా క్రీడా పతాకాలతో క్రీడాకారులు హైస్కూల్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కనకర్తి రమేశ్‌జైన్, సెక్రెటరీ రాంచందర్, జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షుడు ముకేశ్‌గౌడ్, ఏసీపీ ప్రకాశ్, డీటీడీవో జనార్ధన్, ఆర్డీవో కిషన్, డీఈవో అంజయ్య, రాజేశ్వరి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బీచ్ హ్యాండ్‌బాల్‌లో ఆసిఫుల్లా మెరుపులు

**మహబూబ్‌నగర్ నవభూమి:-** మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎంతో మంది క్రీడాకారులు అంతర్జా తీయ, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. వారిలో ఆసిఫుల్లా బేగ్ ఒకరు. జిల్లాలోని భూ త్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన అతడు బీచ్ హ్యాండ్‌బాల్ క్రీడా పోటీ ల్లో అసమాన ప్రతిభ కనబరుస్తున్నాడు. గత నెల 6వ నుంచి 15 తేదీ వరకు ఒమన్ దేశంలోని మస్కట్‌లో జరిగిన ఏషియన్ బీచ్ హ్యాండ్ బాల్ టోర్నీలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. తండ్రి వ్యవసా యం చేస్తూ, అతడిని మహబూబ్‌నగర్‌లో చదివించారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని శ్రీ కొండా బాపూజీ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో బీఎస్సీ హర్టికల్చ ర్ డిగ్రీ 2024 పూర్తి చేశాడు. మహబూబ్ నగర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సమయంలోనే పీఈటీ జియావుద్దీన్ ప్రోత్సా హంతో బీచ్ హ్యాండ్‌బాల్ క్రీడలో ఓనమాలు దిద్దుకొని రాణించాడు. ప్రతీ రోజు సాధన చేస్తూ జట్టులో లెఫ్ట్ బ్లాక్ స్థానంలో తిరుగులేని క్రీడాకారుడిగా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు.అంతర్జాతీయ స్థాయిలో రాణింపు ఆసిఫుల్లా బీచ్ హ్యాండ్‌బాల్ క్రీడలో అద్భు తమైన ప్రతిభ చాటుతున్నాడు. ఇప్పటివరకు 35 రాష్ట్ర స్థాయి టోర్నీలు, మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థా న్‌లలో నిర్వహించిన 5 జాతీయ స్థాయి టోర్నీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. మూడు నెలల క్రితం దేశ రాజధాని న్యూ ఢిల్లీలో నిర్వహించిన భారత బీచ్ హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నాడు. ఏప్రిల్ 21 నుంచి 30 వరకు నిర్వహించిన భారత హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న 15 మందిలో తెలం గాణ నుంచి ఇద్దరు ఉన్నారు. వారిలో ఆసి ఫుల్లా కూడా చోటు దక్కించుకొని తొలిసారి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.పీఈటీ ప్రోత్సాహంతోనే...ఏషియన్ బీచ్ హ్యాండ్‌బాల్ టోర్నీలో పాల్గొన్న భారత జట్టులో చోటు దక్కడం నా అదృష్టం.

### సిల్వర్ డెల్ స్కూల్
# అనుమతులను రద్దుచేయాలి

- పిడిఎస్‌యు విద్యార్థి సంఘం
- నర్సరీ విద్యార్థి యూనిఫామ్ 1800వందలు
- ఇంటర్నేషనల్ పేరుతో భారీగా ఫీజుల దోపిడీ
- యూనిఫార్మ్ పేరుతో అడ్డగోలుగా అక్రమ దందా
- సిల్వర్ డెల్ స్కూల్ అనుమతులు రద్దు చేయాలి









**చేవెళ్ల, ప్రతినిధి,జూన్ 25 (నవభూమి):**ప్రభుత్వం పాఠశాలల్లో బుక్స్, బ్యాగ్స్, బెల్ట్స్ ,షూస్ ల పేరిట తల్లిదండ్రులను దోచుకుంటున్న ప్రైవేట్ స్కూల్ల అక్రమాలపై ప్రభుత్వం కొరటా జలుపిస్తుంటే చేవెళ్లలో మాత్రం ప్రైవేట్ స్కూళ్ల అక్రమ దందా యతేచ్చగా కొనసాగుతుందని పి డి ఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు పి.శ్రీనివాస్ కే. రాజేష్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న సిల్వర్ డెల్ ప్రైవేట్ స్కూల్ ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా , మున్సిపాలిటీ నుండి అనుమతులు లేకుండా షాపును ఓపెన్ చేసి సిల్వర్ డెల్ స్కూల్ యొక్క స్కూల్ యూనిఫామ్స్ అత్యధిక రేట్లకు అమ్ముతూ విద్యార్థులను తల్లిదండ్రుల జేబులు లూటీ చేస్తున్నారనే సమాచారం తెలుసుకున్న పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్ లు షాపును సందర్శించడం జరిగింది. స్థానిక మున్సిపల్ అధికారులకు అధికారులకు ఈ సమాచారాన్ని ఇవ్వటంతో వెంటనే స్పందించిన చేవెళ్ల మున్సిపల్ అధికారులు షాపును సీజ్ చేశారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా షాపును నడుపుతూ తమఇష్టానుసారంగా అత్యధిక రేట్లకు స్కూల్ యూనిఫార్మ్స్ అమ్ముతున్నారని మండిపడ్డారు. పట్టణ కేంద్రంలోని సిల్వర్ డెల్ స్కూల్ మేనేజ్మెంట్ కొత్త తరహా మోసానికి తెరలేపిందని, ఇంటర్నేషనల్ స్కూల్ కు రిజిస్ట్రేషన్, ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇంటర్నేషనల్ స్కూల్ అని బోర్డు పెట్టి విద్యార్థి తల్లిదండ్రుల నుండి భారీగా ఫీజులు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. పాఠశాలలో యూనిఫామ్స్ అమ్మొద్దన్న నిబంధనలు ఉన్నందున, సిల్వర్ డెల్ స్కూల్ యాజమాన్యం బయటి వ్యక్తులతో ఇలా యాజమాన్యమే యూనిఫామ్స్ అమ్ముతున్నారని అన్నారు. నర్సరీ విద్యార్థికి ఇచ్చే యూనిఫామ్ 1800 వందల రూపాయలకు కళ్ళ ముందు అమ్ముతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దానితోపాటు మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం ట్రేడింగ్ లైసెన్స్ తీసుకోకుండా, నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్ డ్రెస్సులు అత్యధిక రేట్లకు అమ్ముతూ మోసం చేస్తున్న షాపు యజమాన్యంపై దానితోపాటు స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ స్కూళ్లపై మండల విద్యాశాఖ ఉదాసీనత.చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ స్కూళ్లపై మండల విద్యాశాఖ ఉదాసీనత చూపుతుందని, అందుకే విద్యార్థి సంఘాలు ఎన్ని పోరాటాలు చేసిన ప్రవేట్ స్కూల్ అక్రమ దందాకు కళ్లెం వేయలేకపోతున్నదని విమర్శించారు. విద్యాశాఖ అధికారుల కుమ్మక్కుతోనే దర్జాగా స్కూల్ల ఫీజుల దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వమే ప్రైవేట్ సంస్థలను పరోక్షంగా నడిపిస్తుందని మండిపడ్డారు. విద్యార్థిసంఘాలు ప్రైవేట్ దోపిడీపై చేస్తున్న పోరాటాలు ప్రభుత్వం చూస్తూ కూడా ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. మండల పరిధిలోని గ్రామాలలో ప్రైవేట్ స్కూళ్ల నిర్వహణ చాలా దారుణంగా ఉందని, కొన్నిచోట్ల రేకుల, బండల ఇళ్లలో స్కూల నిర్వాహన కొనసాగుతుందని, ఆయా స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుండానే రోడ్లపై పరుగులు తీస్తున్నాయని, పాఠశాలలు ప్రారంభమాయ్యాయని, ఆర్టివో అధికారులు స్కూల్ బస్సులపై తనిఖీలు నిర్వహించాలని వారు అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో కొన్ని ప్రవేట్ స్కూలకు అనుమతులు లేకుండానే స్కూలను నిర్వహిస్తున్నారని, అటువంటి వాటిపై మండల విద్య అధికారి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కల్వాల ప్రాజెక్టును పట్టించుకోరా?

**శంకరపట్నం, నవభూమి:-** మండలంలోని కల్వల ప్రాజెక్టును పాలకులు పట్టించుకోవడం లేదు. కల్వల ప్రాజెక్టుకు రెండేళ్ల క్రితం గండి పడింది. అప్పటి ప్రజాప్రతినిధుల ఆదేశాలతో అధికారులు తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు అందించారు. గత వర్షాకాలంలో వరద ఉధృతి పెరగడంతో తాత్కాలికంగా నిర్మించిన రింగ్ బండ్ తెగింది. ఈ ప్రాజెక్టు కల్వల గ్రామ శివారులో ఉంది. ప్రాజెక్టు ద్వారా శంకరపట్నం మండలంలోని కొన్ని గ్రామాలతోపాటు వీణవంక మండలానికి సాగునీరు అందుతుంది. ఓ వైపు అధికార పార్టీ ఎమ్మెల్యే మరోవైపు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నారు. ఈ ప్రాజెక్టు మరమ్మతులు ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నారుమడులు దున్నుకొని వరి పంట సాగు చేసుకోవడానికి ప్రాజెక్టులో నీరు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు ఆలస్యం అవ్వడంతో చేసేదేం లేక రైతులు దిగాలుగా ఉన్నారు. ఈ ప్రాజెక్టు కింద సుమారు 3,500 ఎకరాల ఆయకట్టు ఉంది. శంకరపట్నం మండలంలోని గద్దపాకకు చెందిన 80 మత్స్యకార కుటుంబాలు ఈ ప్రాజెక్టు మీద ఆధారపడి జీవనోపాధి పొందుతున్నాయి. ఈ ప్రాజెక్టు గండిపడి రెండేళ్లు అవుతున్నా మరమ్మత్తు చేపట్టకపోవడంతో వారి జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారింది.రైతులు సొంత ఖర్చుతో తాత్కాలిక మరమ్మతులు గత యాసంగి సీజన్‌లో ప్రాజెక్టు కింద సాగు చేసుకునే రైతులందరూ కలిసి కొంత డబ్బు జమ చేసి తాత్కాలికంగా గండి పడ్డ ప్రదేశానికి దూరంగా అడ్డుగా కట్ట నిర్మించుకున్నారు. వర్షాలు పడి వరదనీరు ప్రాజెక్టులోకి చేరితే కట్ట తెగే ప్రమాదం ఉంది. కల్వల శివారులో ఈ ప్రాజెక్టును గొలుసు కట్టు నీరు గొలుసుకట్టు చెరువుల ద్వారా ఏర్పడిన వాగులు, ఒర్రెల ద్వారా వచ్చే నీరు కల్వల శివారులో నిర్మించిన ఈ ప్రాజెక్టులోకి చేరుతుంది.

## గంజాయి రహిత సమాజం కోసం కృషిచేయాలి




**మందమర్రి నవభూమి:-** గంజాయి, మత్తుపదార్థాల రహిత సమాజంకోసం ప్రతీఒక్కరు కృషి చేయాలని మంచిర్యాల డీసీపీభాస్కర్ సూచించారు. సోమవారం యాంటీడ్రగ్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా మందమర్రిలోని కేజీబీవీ పాఠశాల, మోడల్ స్కూల్‌లో మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లోరాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుంద న్నారు. మత్తు పదార్థాల నివారణకు పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారని, ప్రజలందరు పోలీసులకు సహకరించాల న్నారు. అనంతరం పాఠశాలల్లో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో రాజేశ్వర్, కేజీబీవీ ప్రిన్సిపల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సారా తస్లీమ్, ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జైపూర్‌ఏసీపీ వెంకటేశ్వర్లు సూచిం చారు. సోమవారం నీల్వాయిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశా లలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పాఠశాలఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నీల్వాయిఎస్ఐ శ్యామ్‌పటేల్, ప్రధానోపాధ్యాయుడు గిరిధర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిండా ముంచుతున్న లూజు విత్తనాలు

**అయిజ,నవభూమి:-** లూజు పత్తి విత్తనాలు రైతులను నిండా ముంచుతున్నాయి. కొందరు ఆర్గనైజర్లు జీవోటీ (గ్రో అవుట్ టెస్ట్)లో విఫలమైన పత్తి విత్తనాలకు రంగు పులుమి గ్రామీణ ప్రాంతాల రైతులకు అంటగడుతున్నారు. వాటిని సాగు చేసిన రైతులు విత్తనాలు మొలకెత్తక, మొలకెత్తినా దిగుబడి రాక నష్టపోతున్నారు. గ్రో అవుట్ టెస్టులో విఫలమైన పత్తి విత్తనాలను ఆయా కంపనీలు రైతుల సమక్షంలోనే నలగ్గొట్టి (క్రష్షింగ్) వారికే ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. 2020 నుంచి 2024 సంవత్సరం వరకు 5 సీడ్ కంపెనీలు 3,613 క్వింటాళ్ళ పత్తి విత్తనాలు పరీక్షలో విఫలమైనట్లు కమిషన్‌కు నివేదిక ఇచ్చినట్లు వ్యవసాయాధికారులు చెప్తున్నారు. దీంతో వాటిని ధ్వంసం చేయడానికి అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ మిగతా కంపెనీల నుంచి విఫలమైన విత్తనాల సమాచారం అందలేదు. ఆ విత్తనాలు ఎక్కడికి పోయినట్లన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ఒప్పంద పద్ధతిలో విత్తనపత్తి సాగు జోగుళాంబ గద్వాల జిల్లాలోని అయిజ, దరూర్, గట్టు, వడ్డేపల్లి, అలంపూర్, ఇటిక్యాల మండలాల్లో ఎక్కువ మంది రైతులు సీడ్ పత్తిని సాగు చేస్తారు. ప్రతీ సంవత్సరం కంపెనీలు రైతులకు ఒప్పంద పద్ధతిలో ఫౌండేషన్ విత్తనాలు ఇచ్చి మధ్యవర్తుల ద్వారా రైతులకు ఇచ్చి సీడ్ పత్తి సాగు చేయిస్తున్నాయి. ఇలాంటివి ప్రధాన కంపనీలతో పాటు చిన్నా చితక కలిపి దాదాపు 20కి పైగానే ఉన్నట్లు సమాచారం. ఇవి మధ్యవర్తులుగా ఉన్న సీడ్ ఆర్గనైజర్ల ద్వారా పత్తి విత్తనాలను సేకరిస్తుంటాయి. రైతులు పండించిన పత్తి విత్తనాలలో జీవోటీలో ప్రతీ సంవత్సరం 5 శాతానికి పైగానే విఫలం అవుతుంటాయి.